# ఇదీ పాత కథే

వరామ్ ఒకసారిగ ఉలికి పడ్డాడు. ఉలికి పడటం శివరాంకు ఉన్న జబ్బుగాదు. అయినా ఉలికి పడ్డాడు—

ముందుగ కళ్ళలో దుమ్ముకొట్టి పోతున్న నల్ల అంబాసిడర్ కారును చూపి ఆ తర్వాత ఆ కారులో అదోలా కూర్చుని మరింకేదోలా చూస్తున్న అనురాధను చూపి ఆ తర్వాత అనురాధ ప్రక్కనే ఉన్న ఆ పూర్ ఫెలోను చూపి ఉలికి పడ్డాడు.

క్షణం తర్వాత బాధ పడ్డాడు. అలా కానీ లోతు తెలీదు' అని సామెతకు దిగాడు. ఊబిలో మెడకంటే దిగిపోయాడు బయటకు రాలేకపోతున్నాడు. అంతా జ్ఞాపకాల బురద.

* * *

శివరామ్ ఉలికి పడ్డాడు — అనూరాధ అన్నది విని.

'ఉలికి పడతావేం శివం—' చాల ఈజీగ అంది అనూరాధ.

'చాల పెద్ద ఇబ్బందే గదా మరి— ఇపుడు '

పాలకోడేటి సత్యనారాయణరావు

అని బాధ పడటం శివరామ్‌కున్న హాబీ కాదు అయినా బాధ పడ్డాడు.

శివరాం బాధ పడ్డానికి పుట్టలేదు.

అయినా బాధ పడ్డానికే పుట్టినట్లు బాధలు పడ్డాడు ఆ బాధలన్నీ మర్చిపోయేటట్లు చేసింది అనూరాధ మళ్ళీ పాత జ్ఞాపకాలను తలదన్నే టట్లుగ బాధపడేటట్లు చేసిందీ అనురాధే!

అనూరాధ—పేరు అందంగ ఉంది. మనిషీ అందంగానే ఉంటుంది. మనసూ అంతేనను కున్నాడు పిచ్చి శివరామ్. 'దిగితే

'ఐసీ యూ ఆర్ ఏ పూల్. డార్లింగ్ శివం! ఇంత చిన్న విషయం కూడ అంత సీరియస్ ''

''ఏ ఆరోగ్యం నాకేం చిన్న విషయం అనుకోకు అనూ!—నాకేదో భయంగా ఉంది, పొద్దున్న లేచీ లేవగానే కక్కాలన్నావా? అంటే ఏమిటో తెలుసా? ''

'కక్కితే అజీర్ణం చేసిందనుకోవాలి, లేకపోతే .'

'లేకపోతే?—' ఆందోళనతో అడిగాడు శివరామ్.

'లేకపోతే ఏముందీ, అదే!....' చాల సింపుల్‌గా అనేసింది అనూరాధ.

శివరామ్‌కు తల తిరిగి పోయింది.

ఎదురగ ఉన్న చాక్లెట్ రంగు ఫియట్ కారు అంబాసిడర్‌లా కనిపించింది.దూరాన ఉన్న కొండ కదులుతున్నట్లు అనిపించింది.

దగ్గరే ఉన్న ఆడది-అనూరాధ - ఆడదిలా మాత్రం కనిపించటంలేదు, కనీసం అనిపించటం లేదు.

ఒంట్లో ఉన్న శక్తినంతా కూడ దీసుకొని అడిగాడు—'అదే, అంటే....'

' . ' అనూరాధ సిగ్గుపడలేదు, కనీసం నటించలేదు—క్షణం ఆగి, పోర్షన్ మర్చిపోయిన పాత్ర ధారికి ప్రాంప్టర్ అందించిన పదాలు అందుకొని కొత్త నటుడన్నట్లు-అంది—' ఇంకా సరిగా తెలీదనుకో, డాక్టర్ దగ్గరకు వెళ్ళాలి. ఎలాగు నువ్వు కనిపిస్తావు గదా, నిన్ను తోడు తీసుకెళ్దామనుకుంటున్నా-సరేలే. గానీ రా! పోదాం.'

'ఎక్కడకు?—'

'వెళ్ళి, కమలనాథ్‌ను అడిగి తెలుసుకొందాం—'

కమలనాథ్—అవును. లేడీ డాక్టరే! కమల ఆవిడ పేరు, రామనాథం ఆవిడ 'ఆయన' పేరు—మరి కమలనాథ్ మాత్రం లేడీ డాక్టర్ పేరు. అంతే!

శివరామ్ కదిలాడు. అరసెకను తర్వాత కారు కదిలింది.

* * *

శివరామ్ ఉలికిపడ్డాడు - కమలనాథ్‌గారి కన్సల్టింగ్ రూంలోంచి వచ్చిన అనూరాధ అన్నదిపికి—'ఆ అవే! '

వివరణ కోసం శివరామ్ తలెత్తాడు.

'పదపోదాం!'

కారు కదిలాక అడిగాడు అసహ్యంతో 'ఇంతకీ ఏమంది ఆవిడ?'

గ్లాస్‌లోంచి ముందుకు చూస్తూ, స్టీరింగ్ వీల్‌ను సుతారంగా తిప్పుతూ, అతి సునాయాసంగ కారు నడిపిస్తున్న అనూరాధను చూశాడు—అతనికి సత్యభామ గుర్తొచ్చింది పారిజాతాపహరణం చదవక పోయినా!

'చెప్పవేం?' అడిగాడు శివరామ్ మళ్లీ

'ఏముందీ చెప్పటానికి? అవిడన్నంత నే ననుకొన్నదే!' నువ్వు తల్లి నవుతున్నావు. 'పొమ్మంది. అంతే!'

శివరామ్ సంతోషపడ్డాడు-తండ్రి అవుతున్నందుకు!

ఆవేళ, ఇద్దరూ మ్యాట్నీకని వెళ్ళి,సగం సినిమా చూసి ఇంటికి తిరిగొచ్చేయటం గుర్తొచ్చింది అతనికి ఇంట్లో గుర్తు చేసుకొని సిగ్గుపడ్డాడు.

'కంగ్రాట్యులేషన్స్' అన్నాడు శివరామ్ ముఖము చేటంత చేసుకొని.

'ఎందుకు?' అంది అనూరాధ అతనికేసి తిరగకుండానే,

శివరామ్ సిగ్గు పడ్డాడు—ఎందుకో చెప్పటానికి కాదు. 'బాధపడేలా' చేసి నందుకు!

—తనుత్త వెధవ! ఏదో ఆవేశంలో ఏదో చేశాడే కానీ అనూరాధకది ఎంత దెబ్బ, ఆమె బంగారు భవిష్యత్తు కది ఎంత ప్రమాదమో ఆలోచించలేదు-అనుకున్నాడు శివరామ్.

'సారీ అనూ! నువ్వేం బాధ పడకు!'

అనూరాధ ఆశ్చర్యంగా చూసింది— 'బాధా? ఎందుకు?'

'నేను నిన్నేం మోసం చేయను—మా అమ్మ, నాన్న అంతా ఏకమై వచ్చినా సరే, నిన్ను పెళ్ళి చేసుకొంటా ''

''వాళ్ళంతా ఏకమవట మెందుకూ మధ్యలో!''

అదే, మన కులాలు వేరుగదూ- . అయినా సరే. నువ్వేం బాధ పడకు? '

అనూరాధ కారు ఆపింది—'బాధ పడను కానీ . నీ రూం వచ్చింది '

శివరాం కారు దిగాడు కారులోని బొమ్మ ఇంకేం మాట్లాడలేదు.

* * *

శివరామ్ ఉలిక్కి పడ్డాడు - అనూరాధ ఫోన్ చేసిందంటే విని

వెళ్ళి కలిసివరందుకొన్నాడు - అంతా మౌనంగా విన్నాడు.

'సారీ శివరాం! నిన్ను బాధ పెట్టినట్లున్నాను. తప్పదు మరి! ఏం చేస్తాం? నీ బిడ్డను నేను కంటే, మా నాన్న పరువేంగాను? కమలనాథ్ గారి కంతా తెలుసు ఎక్కువగ ఏమీ బాధపడలేదు. కొంచెంగా రక్తం పోయింది, అంతే, అనుకో .'

'అనూ, ఇలా చేశావేం'' మాటలు పేర్చుకొని అడిగాడు శివరామ్.

''ఏం చేయను, చెప్పు? కులం కాని వాణ్ని చేసుకొంటే చిల్లి గవ్వ ఆస్థి ఇవ్వరు గదా మా డాడీ! నీకు తెలుసుకారు లేకపోతే కాలు కదలదు నాకు అందుకే,'

'నేను నిన్ను నేను పెళ్ళి చేసుకొంటా నన్నాగదా అనూ '

'పెళ్ళా—అన్నావ్ అనుకో అయినా పెళ్ళి చేసుకొని ఏం సుఖపడతాం మనం? ప్రేమించుకొన్నాం పెళ్ళి చేసుకొన్నాం. ఇదంతా చిన్న తనం ఉంటాను మరి '

'అనూ . మాట, పోనీ మనబ్బాయి నయినా నాకివ్వాల్సింది. పెంచుకొనే వాణ్ణి

'మనబ్బాయా? ఇంకెక్కడ?'

శివరామ్‌కు అవతలపక్క అన్నది అనూరాధ - కాదనిపించింది. అప్రయత్నంగ గంగమ్మ తల్లి గుర్తు వచ్చింది—భీష్మ చరిత్ర చదవక పోయినా

* * *

ఆ గేట్లోంచి నల్ల అంబాసిడర్ కారు తిరిగొస్తోందో, అనాలోచితంగ ముందు




కెళ్ళాడు శివరామ్. కారు ఆగింది. వెళ్ళి కూర్చున్నాడు.

క్షణం సేపు మనసులో రిహార్సల్ చేసుకొని అడిగాడు-'ఒక మాట, మారేమి అనుకోకపోతే.'

'అడగండి—' అన్నాడా యువకుడు.

శివరాం అడిగాడు—' ఆవిడ అదే, అనూరాధ, మీకెలా తెలుసు?'

'అంతే?—'

'క్షమించండి, మిమల్ని నొప్పించడం నాకు ఇష్టం కాదు, కానీ ..'

'ఆవిడ నేనూ ప్రేమించు కొన్నాం.'

'పెళ్ళి చేసుకుంటున్నారా?' శివరామ్ ఆత్రుతగ అడిగాడు.

కారు ముందుకు దూసుకొంటూ వెడుతోంది. అతనేం జవాబు చెప్పలేదు.

కారు ఆగింది. శివరాం దిగుతూ అన్నాడు 'నేనడిగిన దానికి జవాబివ్వలేదు మీరు?'

అతను నవ్వాడు—'ప్రేమించటం పెళ్ళి చేసుకోవటానికి కాదు అనుభవించటానికి—అంతే! కానీ అడిగారు కాబట్టి ఒకమాట, నేను అనూరాధ చేసుకుంటానని అనుకొంటోంది ఆవిడ. అదీ కథ.'

కారు కదిలింది. దుమ్ము రేపుతూ, రొద చేస్తూ బయలుదేరింది

—శివరాం ఉలిక్కి పడ్డాడు. ఉలికి పడటం శివరాంకు ఉన్న జబ్బేమీ కాదు. అలా అని అది హాబీ కాదు. అయినా శివరాం ఉలిక్కి పడ్డాడు.

